క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి గ్రామంలో ఉన్న భక్తవీరాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయని ఆలయ ధర్మకర్త జాగర్ల మూడి రామ్‌గోపాల్‌శర్మ తెలిపారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య విశేష పూజలు బ్రహ్మశ్రీ వడ్లమాని యజ్ఞేశ్వరరావు సారథ్యంలో దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.

శంకర మఠంలో వేద సభ



నరసరావుపేట ఈస్ట్: శ్రీ శృంగేరి శంకర మఠంలో గురువారం తంగిరాల వెంకటేశ్వర్లు అవధాని స్మారక వేద సభ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు వేద పఠనం గావించారు. కార్యక్రమంలో తిరుపతి వేదపాఠశాల ప్రిన్సిపల్ కుప్పా శివసుబ్రమణ్యం, కుప్పా గోపాలకృష్ణ సోమయాజీ, సంచాలకులు తంగిరాల దక్షిణామూర్తి, తంగిరాల శివకుమార్‌శర్మ, శంకర మఠం మేనేజర్ కేవీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వందమంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



బొల్లాపల్లి: మండలంలో గురువారం మూకుమ్మడిగా వలంటీర్లు రాజీనామా చేశారు. పేరూరుపాడు, వెల్లటూరు, బొల్లాపల్లి, చక్రాయపాలెం, రావులాపురం, గుట్లపల్లి, గండిగనుమల తదితర గ్రామ సచివాలయాలకు చెందిన సుమారు వందమంది వలంటీర్లు తమ రాజీనామాలను ఎంపీడీఓ విజయకుమార్, ఆయా సచివాలయల కార్యదర్శులకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవలు అందిస్తే..చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ మనస్తాపంతో రాజీనామా చేస్తున్నామన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తిరిగి అందజేశామన్నారు. వైఎస్సార్ సీపీకి అండగ ఉంటామని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. కరోన వంటి కష్ట కాలంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించామని గుర్తుచేశారు.

నాటు సారా తయారీ కేంద్రంపై దాడి



నరసరావుపేట టౌన్: నాటు సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి, 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార గురువారం తెలిపారు. నకరికల్లు మండలం చేజర్ల శివారు అటవీ ప్రాంతంలో నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఘటనా స్థలంలో సారా తయారీకి వినియోగించే బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా అమ్మవార్ల ప్రతిష్ఠా వేడుకలు



శావల్యాపురం: గుర్రంవారిపాలెంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ, పేరంటాళ్లమ్మ అమ్మవార్ల దేవాలయాల ప్రతిష్ఠా వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గుంటూరు శేషాచార్యులు సారథ్యంలో నూతన దేవాలయాలు ప్రతిష్ఠా వేడుకలు వైభవంగా చేపట్టారు. అనంతరం మూల విరాట్‌లను పూలదండలు, నూతన వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు, సొసైటీ చైర్మన్లు నాగుల పాటి చెన్నయ్య, బొల్లా వెంకట సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు దావులూరి సంపూర్ణ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.



రేమిడిచర్లలో పింఛను కోసం వృద్ధుల నిరీక్షణ



కొచ్చర్లలో ఎండలో బారులు తీరిన పింఛనుదారులు





పేరూరుపాడులో పింఛను నగదు కోసం ఒక్కసారిగా గుమిగూడిన వృద్ధులు

మళ్లీ మొదటికి ముదిమి కష్టాలు

ఈపూరు: గత కొంత కాలంగా తెల్లవారేసరికి ఇంటి ముంగిట ఉండి వలంటీర్లు పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పలువురు వృద్ధులు వాపోతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పింఛను సొమ్ముకోసం పడిన వెతలు మళ్లీ పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొచ్చర్ల, కొండ్రముట్ల, ఈపూరు, ముప్పాళ్ల గ్రామాల్లో సచివాలయాల వద్ద గురువారం మిట్ట మధ్యాహ్నం ఎండలో పింఛను కోసం పడిగాపులు కాసారు.

బొల్లాపల్లి మండలంలోని పలు సచివాలయాల వద్ద వృద్ధులకు పింఛను కోసం నిరీక్షణ తప్ప లేదు. వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి రాలేక అవస్థలు పడ్డామని ఆవేదన చేందారు. చంద్రబాబు వల్ల ఎండలో పింఛను కోసం ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.



పేరూరుపాడులో వృద్ధురాలు, దివ్యాంగుడు

విశ్వసనీయతకు పట్టం కట్టాలి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా అపూర్వ సాదర స్వాగతం

చిలకలూరిపేట: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన విశ్వసనీయతకు పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు కోరారు. పట్టణంలోని 32 వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీడీపీ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాలకు మధ్య భేదాలను ప్రజలు గమనించాలన్నారు. వైఎస్సార్ సీపీలో పేదల సంక్షేమానికి విప్లవాత్మక మార్పులు జరిగాయని, ఈ మార్పులు ఇలా కొనసాగితేనే పేదవాడి బతుకులు బాగుపడతాయన్నారు. విశ్వసనీయత ఒకవైపు, మోసం, అబద్ధం మరోవైపు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మంచి వైపు నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఏవీఎం సుభాని, కార్యదర్శి మారుబోయిన నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, నాయకులు దమ్ము రంజిత్, అవ్వారు అన్నపూశెట్టి వడితే కసనా నాయక్, సింగరేసు పోలయ్య, జంజనం వెంకట్రావు, రమావతు బాలకృష్ణ నాయక్, దేవరకొండ నాగేశ్వరరావు, రామ్‌సింగ్ నాయక్, చంద్రతేజ, ప్రగడ రామకోటేశ్వరరావు, ప్రగడ రవికుమార్, అవ్వారు కోటేశ్వరమ్మ, పూజారి నాగలక్ష్మి పాల్గొన్నారు.

బాబుతో లేదు ష్యూరిటీ.. వైఎస్సార్ సీపీ విజయం గ్యారెంటీ

యడ్లపాడు: మండలంలోని మూడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కోట గ్రామంలోని మసీదును సందర్శించారు. ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి దువా చేశారు. అక్కడి నుంచి కొత్తపాలెం (పుట్టకోట), కొండవీడు గ్రామాల్లో ప్రచార రథంపై రోడ్‌షో నిర్వహించారు. మూడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల కూడళ్లలో కావటి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గత 14 ఏళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసిన వంచనపై విరుచుకుపడ్డారు. పేదలకు స్థలాలు ఇస్తే వాటిని ప్రతిపక్షాలు సమాధులతో పోల్చాయన్నారు. సచివాయాలు శుద్ధ దండగా అంటూ ఎద్దేవా చేశారని మండిపడ్డారు. చివరకు వృద్ధులు, దివ్యాంగులు, కిడ్నీ బాధుతులకు పెన్షన్లు ఇంటికి చేరకుండా చివరకు పాత పద్ధతికి వచ్చేలా చంద్రబాబు, నిమ్మగడ్డ ప్రసాద్ కుట్ర పన్నారని ఆరోపించారు. సీఎం జగన్ 58 నెలలుగా ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయం 7 నుంచి 11 గంటలకల్లా సుమారు 66 లక్షల మందికి పెన్షన్లు వలంటీర్ల ద్వారా పంపిణీ చేయిస్తే, ఇప్పుడు రెండు రోజులకు 25 లక్షలు మించి చేయలేకపోవడానికి కారణం ప్రతిపక్ష పార్టీల కుట్రా కాదా అని ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ కొత్త మోసానికి తెరలేపారన్నారు. బాబుతో భవిష్యత్తుకు ష్యూరిటీ లేదని.. వైఎస్సార్ సీపీ విజయం మాత్రం గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఘంటా శంకర్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, సర్పంచ్ మొహమ్మద్ యూనిస్, ఎంపీటీసీ బి.శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ బసెల శివరామకృష్ణ, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, నాయకులు షేక్ జాకీర్, ఆలోకం వెంకట లక్ష్మీనారాయణ, మానం సాంబయ్య, మలమంటి పెదకాపు, పల్నాటి గురవయ్య, పెద్ద అంజయ్య, పి.దయాసాగర్, విప్పర్ల కోటయ్య, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న కావటి మనోహర్ నాయుడు

సృజనాత్మకతతోనే గొప్ప విజయాలు

నరసరావుపేట రూరల్: విద్యార్థులు తమ చిన్న ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకొని, గొప్ప విజయాలు అందుకోవాలని కలర్ ఫైన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎంవీ సుబ్బారావు పేర్కొన్నారు. కాకానిలోని జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సీషెన్నియా 2కే 24 టెక్నికల్ ఫెస్ట్ గురువారం నిర్వహించారు. ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంవీ సుబ్బారావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎస్ కిషోర్‌బాబు, జేఎన్‌టీయూ విజయనగరం ఐటీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ వురిటి అనిల్ పాల్గొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం అలవర్చుకోవాలన్నారు. వురిటి అనిల్, డాక్టర్ వైఎస్ కిషోర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికత, ఐటీ కంపెనీల్లో ఉద్యోగ మాంద్యం, ఉపాధి అకాశాలను వివరించారు. ఫెస్ట్‌కు చైర్మన్‌గా సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ టి.శివరామకృష్ణ, సమన్వయకర్తగా జ్యోతి, విద్యార్థి సమన్వయకర్తలుగా జి.నిరంజన్‌రెడ్డి, పి.ఉదయశ్రీ వ్యవహరించారు. ఫెస్ట్‌లో వివిధ కళాశాలల నుంచి 780 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జెనెరేటివ్ ఏఐ, యూఐయూఎక్స్ డిజైనింగ్ అంశాలపై వర్క్‌షాపులు, సాంకేతిక అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.



ఎంవీ సుబ్బారావును సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ కిషోర్‌బాబు, అనిల్

చక్కగా చదువుకుని గొప్పగా రాణించాలి

నాదెండ్ల: ఎందరో ప్రముఖులకు విద్యనేర్పిన పాఠశాలలో విద్యార్థులు గొప్పగా చదివి.. రాణించాలని గోల్కొండ హోటల్స్ అధినేత, విద్యాదాత నడికట్టు రామిరెడ్డి పేర్కొన్నారు. చిరుమామిళ్ళలో కాసు రాఘవమ్మ, బ్రహ్మానందరెడ్డి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఐదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. తాను ఒకప్పుడు చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ప్రస్తుతం చక్కగా చదువుకునేందుకు ప్రభుత్వం, దాతలు సహకరిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముందుగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కాట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం 183 మంది విద్యార్థులు చదువుతున్నారని, గడిచిన నాలుగేళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్కూలు ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు యన్నం శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో నడికట్టు రామిరెడ్డి, ఉపాధ్యాయులు

నేడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

సత్తెనపల్లి: పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో భారత ఉప ప్రధాని, స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం జరుగుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్ గురువారం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆర్టీసీ బస్సు- స్కూటీ ఢీ



నాదెండ్ల: గుంటూరు-కర్నూలు రహదారిపై సాతులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల వివరాల మేరకు.. ఫిరంగిపురం గ్రామానికి చెందిన ఒడిషా బాల చిన్నారావు (58)కొవ్వొత్తులు అమ్ముకుని జీవిస్తుంటాడు. ఎప్పటిలానే ఫిరంగిపురం నుంచి తన స్కూటీపై నరసరావుపేటకు బయలుదేరాడు. ఇదే సమయంలో నరసరావుపేట ఆర్టీసీ డిపోకు చెందిన అల్ట్రా డీలక్స్ బస్సు గుంటూరు వైపు వెళ్తోంది. సాతులూరు సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురెదురుగా బస్సు, స్కూటీ ఢీకొన్నాయి. దీంతో బస్సు చక్రాలకింద పడి బాలచిన్నారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. వివరాలు నమోదు చేసుకుని, కేసు నమోదు చేశారు.

ప్రారంభమైన ఉచిత కుట్టు శిక్షణ తరగతులు

అచ్చంపేట: మండలంలోని చెరుకుంపాలెంలోని శ్రీవేంకటేశ్వర కమ్యూనిటీ హాల్‌లో పరి ఫౌండేషన్, అమెరికా వారి సౌజన్యంతో స్నేహహస్తాలు ఫౌండేషన్ నిర్వహణలో గురువారం ఉచిత కుట్టు శిక్షణా తరగతులను నోబుల్ వరల్డ్ రికార్డు గ్రహీత మామిళ్లపల్లి విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు ఉపాధి పొందేందుకు ఇదే చక్కటి అవకాశమని, ఇలాంటి అవకాశాలను మహిళలు జారవిడుచుకోవద్దని సూచించారు. చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి సంఘ అధ్యక్షుడు తుమ్మా శౌర్రెడ్డి మాట్లాడుతూ చెరుకుంపాలెం, చింతపల్లి, కొత్తపల్లి, పుట్లగూడెం, తాడువాయి గ్రామాలకు చెందిన నిరుపేద మహిళలకు ఈ శిబిరం ద్వారా 50 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 50 రోజుల తరువాత శిక్షణ పొందినవారందరికీ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు 150మంది మహిళలు శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. స్నేహ హస్తాలు కో-ఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు, మన్నెం భద్రయ్య, రామోజీ సాంబశివరావు, గొటిక సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న మామిళ్లపల్లి విజయలక్ష్మి

9న అడవి పేరంటాళ్లమ్మ తిరునాళ్ల

శావల్యాపురం: ఉగాది పర్వదినం పురస్కరించుకొని మండలంలోని శానంపూడి శివారు గ్రామం బొందిలిపాలెంలో అడవి పేరంటాళ్లమ్మ తిరునాళ్ల వేడుకులు ఈ నెల 9వ తేదీ నుంచి జరగనున్నాయి. ఆలయ స్థల పురాణం మేరకు.. పేరయ్య, పేరమ్మ దంపతులు ఆవులను అడవిలో మేపుతుండగా..హఠాత్తుగా ఒక పులి పేరయ్యపై దాడి చేసి, చంపేసింది. భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య పేరమ్మ చితి మంటల్లో దూకింది. అనంతరం ఈ దంపతులు అడవిలో శిలా రూపాల్లో వెలిశారు. పేరయ్య, పేరమ్మను అడవి పేరంటాళ్లమ్మగా పూజిస్తూ.. నాపరాళ్లతో దేవాలయం కట్టి, సుమారు రెండు వందల ఏళ్ల నుంచి భక్తులు పూజలు చేస్తున్నారు. బొందిలిపాలెం గ్రామానికి చెందిన పాపసాని పెంటయ్య, మరొకరు ఆలయ అభివృద్ధికి ఐదు ఎకరాల పొలం విరాళమిచ్చారు. అప్పటి నుంచి ఉగాది పర్వదినం ఏటా తిరునాళ్ల నిర్వహిస్తున్నారు. అమ్మవారి విశిష్టత నలుమూలలకు విస్తరించింది. ఆలయం దేవదాయ శాఖ పరిధిలోకి చేరింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏటా తిరునాళ్ల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పది రోజుల నుంచి భక్తులతో అమ్మవారి దేవాలయంలో సందడి నెలకొంది. తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.



అడవి పేరంటాళ్లమ్మ దేవాలయం



అమ్మవారి మూలవిరాట్

సంక్షేమ పాలనకు మద్దతు పలకండి

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్

నరసరావుపేట రూరల్: సంక్షేమ పాలనకు మద్దతు పలికి, మరోసారి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ కోరారు. లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్ఎస్‌పీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులు గోపిరెడ్డి, అనిల్ కుమార్‌యాదవ్ మాట్లాడారు. మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ పథకాలను అందజేసిందని తెలిపారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో పేదలకు అండగా నిలిచిన సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు దూపాటి వెంకటేశ్వర్లు, నంద్యాల సత్యనారాయణరెడ్డి, పొన్నపాటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో..

నరసరావుపేట: స్థానిక 32 వార్డ్ బరంపేట బైపాస్ రోడ్డులోని మదీనా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్ఏ హనీఫ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌లో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

దివ్యాంగుడిపై టీడీపీ నేతల దాడి దుర్మార్గం

బాధితుడిని పరామర్శించిన బీసీ సంఘ నాయకులు

నాదెండ్ల: దివ్యాంగుడు, బీసీ కులానికి చెందిన యువకుడిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేయటం దుర్మార్గమని, నిందితులపై పోలీసులు చట్టపర చర్యలు తీసుకోవాలని బీసీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గణపవరం శాంతినగర్‌లో నివాసం ఉండే దివ్యాంగుడు జవ్వాది అశోక్‌బాబుపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం విదితమే. బాధితుడిని పరామర్శించిన బీసీ నాయకులు, అనంతరం మాట్లాడారు. వలంటీర్ల ద్వారా పింఛను పంపిణీని టీడీపీ నాయకులు అడ్డుకోవటంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని సోషల్ మీడియాలో అశోక్‌బాబు అభిప్రాయం వ్యక్తం చయడం తప్పా అని ప్రశ్నించారు. ఇంతమాత్రానికే టీడీపీ నాయకులు మద్యం సేవించి, కనీసం దివ్యాంగుడని కూడా చూడకుండా మారణాయుధాలతో అశోక్‌బాబుపై దాడికి యత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలా శివ కోటియాదవ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు బొట్ల రామారావు, చెన్నుబోయిన మస్తాన్ ఉన్నారు.



అశోక్‌బాబును పరామర్శిస్తున్న నాయకులు

రేపు సరస్వతి శిశుమందిర్‌లో కెరీర్ గైడెన్స్

సత్తెనపల్లి: పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శకత్వం కోసం ఆర్య వైశ్య సేవాదళ్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం శనివారం ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షుడు చలువాది హరికుమార్ గురువారం తెలిపారు. ద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకొని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల మణికుమార్ ఉన్నారు.